# నన్ను క్షమించు!



"బాబూ....బాబూ....ఒక్కసారి..
ఒక్కసారి కళ్ళు తెరు. మీ....నాన్న....

వచ్చారు. ఒక్క సారి కళ్ళు తెరచి
చూడు. ఎ ఎటినుండో నువ్వు ఎవరు

చూస్తున్న మీ....నాన్న యిప్పుడు వచ్చారు .... నిజంబాబూ .... కలలు ఫలించాయి .... ఎప్పుడొస్తారు నాన్న అంటూ అడిగేవాడివి. ఇదుగో ఇవాళ నిజంగానే వచ్చారు బాబూ .... నిజంగానే వచ్చారు. ఒక్కసారి చూడు బాబూ, ఒక్కసారి .... చూడు .... మీ నాన్నని...." గొంతు బొంగురుపోతోంది. దుఃఖంలో మాటలు పెగలక ఏడుస్తోంది శ్యామల.

నాకంతా అయోమయంగా వుంది. నా హృదయం చలించింది. అప్రయత్నంగానే నా కళ్ళు చెమర్చాయి. శరీరం వణుకుతోంది. నా కర్తవ్యం గుర్తుకువచ్చి మంచంమీద కూర్చొని వణుకుతున్న చేతులతో బాబు బుగ్గలు నిమిరాను. అప్రయత్నంగానే వేళ్ళను బాబు జుత్తులోనికి పోనిచ్చి;"బాబూ.... మీ నాన్నను... వచ్చాను. బాబూ .... మీ నాన్నను వచ్చాను. ఒక్కసారి కళ్ళుతెరు.

బాబు మెల్లిగా కదిలాడు. కొంచెం కొంచెం కళ్ళు విప్పిచూచి అమాంతంగా 'నాన్నా' అంటూ కౌగిలించేసుకొన్నాడు. ఆ దృశ్యాన్ని గదిలో దీపం ఆనందంతో కాంతిని మరింత ఎక్కువచేసి చూసింది. శ్యామల ఆనందబాష్పాలు రాల్చింది. కాని ...

నా హృదయంలో ఏదో చెప్పలేని బాధ కలుక్కుమంది. ఎందుకోభయం వేసింది. ఏదో ఆలోచిస్తూ వుండిపోయాను. శ్యామల కాఫీ తీసుకువచ్చి యిచ్చేంతవరకూ ఏదో ఆలోచిస్తున్నాను. అనుకోకుండా ఆమెవైపు చూసాను. ఆమె ముఖంలో ఏదో అవ్యక్తమైన కృతజ్ఞత కనబడింది. బాబు ఏవో కబుర్లు చెప్తున్నాడు. శ్యామల ఎదురుగా చిత్తరువులా నిలబడివుంది. నాలో ఆలోచనలు ముసురుకొని గతంలోకి తీసుకుపోయాయి.

* * *

ఆ రోజే కాలేజీ తిరిగి తెరిచారు. వాతావరణం అంతా క్రొత్తగా అనిపించింది. విద్యార్థులంతా గుంపులు గుంపులుగా కాలేజి ఆవరణలో నిలబడి మాట్లాడుకుంటున్నారు. విద్యార్థినులు టెరిలిన్, డెకరాన్ చీరల గరగరంలతో జడలోని మల్లెపూలు వాసన గుభాళింపులు క్రొత్తగా వస్తున్న నూతన విద్యార్థిని విద్యార్థులకు సుస్వాగతం పలుకుతున్నట్లని పిస్తున్నాయి. ప్రతివారు ఎవరి ఆనందంలో వారు వున్నారు.

నేను అలా వుమెన్స్ వెయిటింగ్ రూము అవతల వున్న కాలేజి గార్డెన్ వైపు వెళ్ళి అక్కడ పచ్చిక మీద కూర్చున్నాను. అప్రయత్నంగా నాకళ్లు ఒకచోటపడి జిగేల్ మన్నాయి. పాపం! ఎవరిదో లేడీస్ పర్సుపడిపోయింది. అనుకోకుండా నేపర్సుతెరిచాను దానిలో నూరు రూపాయలు, కొంతచిల్లర ఒక బంగారు వుంగరం వున్నాయి. చుట్టూ కలయచూశాను. ఎవ్వరూకనపడలేదు.

ఇంతలో బెల్ వినిపించింది. క్లాసుకి వెళ్ళిపోయాను.

మూడో పీరియడు ఖాళీ వచ్చింది. అలా మళ్ళీ గార్డెనుకి వెళ్ళాను. బహుశా ఎవరైనావచ్చి వెతుక్కుంటూ వుంటారేమో అని. అక్కడ ఒకమ్మాయి దేనికోసమో గాభరాగా వెతుకుతోంది.

"మేడమ్! హేవ్ యూ లాస్ట్ఎనీ థింగ్" అని అడిగాను.

"నేను....ఇక్కడ .... నా పర్సు పారేసుకున్నానండీ!" అంటు తడబడుతూ చెప్పింది ఆమె.

"ఆ పర్సు రంగు చెప్తారా దయ చేసి."

"నీలం...."

"నాకుదొరికిన పర్సురంగు కరక్టే"

"నాపేరు శ్యామల. ఈ సంవత్సరమే బి. యస్సీ. ఫస్టియర్ లో చేరాను. మరివుంటానండీ. మళ్ళీ క్లాసు వుంది." అంటూ వెళ్ళిపోయింది ఆమె.

అలా అయింది మా మొదటి పరిచయం. ఆమెరూపం నాహృదయంలో చెరగని ముద్ర వేసుకుంది. నాలో అనుకోకుండా ఆమె యెడ ప్రేమ కలిగింది.

మర్నాడు సాయంత్రం మెయిన్ రోడ్డుమీద వెళ్తుంటే నా ప్రక్కగా ఒకకారు వచ్చి ఆగింది. నీలంరంగు ప్లిమత్ కారు. "మూర్తీ" అని పిలుపు వినబడింది. వెనక్కి తిరిగాను. ఆకారు

## ఏ. వి. ఎస్. ప్రసాదరావు

అందులో ఏమాత్రం డబ్బు వుందంటారు. మరోలా అనుకోకండి."

"నూరు రూపాయలు, కొంత చిల్లర, ఒక వుంగరం.... ఆ వుంగరానికి ఎర్రపొడి."

"ఆ....ఆ.... కరక్టే.... ఇదిగో మీ పర్సు." అంటూ జేబులోంచి ఆ పర్సుతీసి ఆమెకి యిచ్చాను.

"మీకు కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియడంలేదండీ! సోమెనీ థాంక్స్.... మీరు ఏం చదువుతున్నారు?"

"నాపేరు మూర్తి. బి. ఏ. ఫైనల్ చదువుతున్నాను. మరిమీరు?"

లోంచి పైకి తలపెట్టుకు చూస్తోంది శ్యామల. దగ్గరకు వెళ్ళాను.

"హల్లో మిస్టర్ మూర్తీ! మళ్ళీ చాన్నాళ్ళకి కనిపించేరే."

"హల్లో! మీరా!....ఈకారు...."

"మాదే....రండి అలా వెళదాం." అంటూ ఆమె కారు తలుపు తెరిచింది. అప్రయత్నంగా వెళ్ళి కూర్చున్నాను. ఆమె స్వయంగా డ్రైవ్ చేస్తోంది. తిన్నగా మెరీనా బీచికి వెళ్ళాము. దారిలో మామధ్య మాటలే కరువయ్యాయి. మెరీనా హోటల్ దగ్గర

ఆగింది కారు.

"రం మూర్తీ .... కాఫీ తీసుకుందాం."

మౌనంగా ఆమెవెనకే వెళ్ళాను. లాన్స్‌లోకి వెళ్ళాం. ఆమె ఏదో మాట్లాడుతోంది. ఆమె సౌందర్యాన్ని చూస్తూ వున్నాను. ఏదో ఆమె అడిగిన ప్రశ్నలకి పొడిపొడిగా జవాబులు చెప్తున్నాను.

కాఫీ టిఫిన్ అయ్యాయి. అలా బీచ్‌లోకి వెళ్ళి కూర్చున్నాం. కబుర్లలోపడి కాలాన్ని మర్చిపోయాం. ఆమెమీద నాకుగల ప్రేమ గురించి ఆమెతో చెప్పాలని అనిపించింది.

"ఏమండీ .... మీరేమీ అనుకోకుండా వుంటే ఒక్క విషయం చెప్దామనుకుంటున్నాను."

"త్వరగా చెప్పండి."

"మిమ్మల్ని ఆ వేళ చూసినప్పటి."

"చెప్పదలచుకున్నదేదో సూటిగా చెప్పండి."

"నేను....మి .... మ్మ .... ల్ని .... ప్రే....మిం....చా." అన్నాను తడబడుతూ.

ఆమె చ(టు)న లేచింది. ఆమె కోపంతో శ్వాసపీలుస్తోంది. రొమ్ములు రొప్పుతున్నాయి.

"ప్రేమట.... ప్రేమ....ఒక్కసారి ఏదో ఉపకారం చేసేసరికి ప్రేమ.... ప్రేమంటూ వర్ణిస్తారు ఈ మగాళ్ళు. ఏదో ఆనాడు పోయిన పర్సు యిచ్చారుగదా అని ఈనాడు రోడ్డుమీద కనబడితే పలకరించి, యిలా తీసుకువస్తే. ప్రేమంటావా!....నీకు అందం వుందా....ఐశ్వర్యం వుందా!" అంటూ చకచకా వెళ్ళిపోయింది.

అమె మాటలు నా హృదయాన్ని రగిల్చివేసాయి. ఆమెమీద కోపం వచ్చింది. కాని అందం, ఐశ్వర్యం లేని అల్పుణ్ని. ప్రపంచంలో యివి వుంటేనే కాబోలు ప్రేమిస్తారు. ప్రేమంటే నిర్వచనం అందం, ఐశ్వర్యం అన్నమాట అనుకున్నాను. తరవాత రోజులు భారంగా గడిచాయి. అలా ఏడాది తిరిగిపోయింది. బి. ఏ. పూర్తయిపోయింది నాకు 'నా' అన్నవారు లేరుకాబట్టి నేను ఉద్యోగాన్వేషణలో పడ్డాను. శ్యామలను తాత్కాలికంగా మరిచిపోయాను. ఉద్యోగంలో చేరిన తరవాత ఏదోపనిమీద మద్రాసు వెళ్తున్నాను. అనుకోకుండా రైల్లో పాత స్నేహితుడు కలిశాడు. అతని ద్వారా శ్యామల పెళ్ళి శంకర్‌తో అయిందని తెలిసింది.

* * *


ఏదో చప్పుడైతే ఆలోచనా సముద్రంనుండి తేరుకుని బాహ్య ప్రపంచం

---

● భార్య (భర్తతో): ఏమండీ! ఈ పాడు అలారం గడియారం రిపేరు చేసేకంటే ఒకకోతిని కొనండి ఎంతోచౌక.

లోకి వచ్చాను. బాబువైపు చూసాను. నిద్రపోతున్నాడు. ముఖంమీద చిరునవ్వు తొణికిసలాడుతోంది. అప్రయత్నంగా శ్యామలవైపు చూసాను,

ఆనాటి కళాకాంతులు ఈనాడులేవు. ఆనాటి అహంకారం, నోటి దురుసుతనం ఈనాడు లేవు. ఈనాడు ఆమె మాతృమూర్తి. కష్టాల్లో మునిగి తేలుతోంది? పాపం! ఏమిటో ఆమె గాథ! ఇంతలో ఆమె భోజనం వడ్డించింది. భోజనం చేస్తున్నంతసేపూ పూర్వపు స్మృతులే గుర్తుకు వచ్చాయి. ఎలాగో భోజనం అయిందనిపించి వాకిట్లో వాల్చివున్న నులక మంచంమీద కూర్చున్నాను. మళ్ళీ ఆలోచనలు ముసురుకున్నాయి. మా యిప్పటి కలయిక అతి విచిత్రం. నేను మద్రాసు వెళ్తున్నాను. ఒక స్టేషనులో శ్యామల కనిపించింది. మళ్ళా బాధవేసింది. హృదయం చిక్కపట్టుకోలేక పోయాను. ఆ వూళ్ళో దిగాను. శ్యామల నన్నుచూసి ఆశ్చర్యపోయింది. తను ఈ వూళ్ళోనే వుంటున్నానని చెప్పింది. శంకరం గురించి అడిగితే తరవాత చెప్తానని అంది. తన యింటికి రమ్మంది. మేము ఇంటికి

వచ్చేసరికి బాబు పడుకొని వున్నాడు. శ్యామల లోపలికి వచ్చి "అదిగో నాన్న వచ్చారు" అంటూ బాబుని కుదుపుతూ ఏడుస్తోంది. ఏమిటో నాకేమీ తెలియక అగమ్యగోచరంగా వుంది....

ఇంతలో నావంటిమీద చెయ్యి పడగానే ఆలోచనా స్రవంతి కట్టుపడి పోయింది. కళ్ళు తెరిచాను. శ్యామల కాళ్ళమీదపడి ఏడుస్తోంది.

"మూర్తీ నీకన్యాయం చేసాను. అందుకనే భగవంతుడు నాకు తగిన శిక్ష విధించాడు." అంటూ వెక్కి వెక్కి ఏడుస్తోంది. అసలు జరిగిన కథ చెప్పమన్నాను.

"కాలేజిలో నా క్లాసులోనే శంకరం అనే అబ్బాయి వుండేవాడు మంచి అందగాడు. నేను ఆ అందం చూసే అతని కంకితమైపోయాను. మా యిద్దరి వివాహం మా అమ్మా నాన్నలకి యిష్టంలేదు. అందుచేత కొంత డబ్బు, నా నగలు తీసుకొని ఆ వూరు నుండి పారిపోయి మద్రాసు వెళ్ళిపోయాం. అక్కడ కొంతకాలం ఆనందంగా గడిపాం. కొండంత ధనమైనా కూర్చుని తింటే యిట్టేఅయిపోతుంది. నా నగలుకూడ అమ్మేసాను. ఆ డబ్బు కూడ అయిపోయింది. అప్పటికే రవి నా కడుపులో పడ్డాడు. ఆ సంగతి తెలియగానే శంకరం ఒక రాత్రి నన్ను వదలి వెళ్ళిపోయాడు. అప్పుడే నిజం తెలిసింది.

నాబాధ ఏమని చెప్పను మూర్తీ... ఏమని చెప్పను. ఆతరువాత ఈవూరు


దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము



హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట సంభోగ కాలమందు అకస్మాత్తుగా స్ఖలించి అసంతృప్తి చెందుట శుక్లనష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడు కనివిని ఎరుగనంత వీర్యస్థంభన కల్గి హాయినిచ్చును. స్త్రీనికోరు ప్రతి పురుషుడు వాడతగినది) ఉబ్బసము, (దమ్ము) బోదకాళ్ళు, కుష్ఠు, బొల్లి, చర్మవ్యాధులు, కడుపునెప్పి, చెవుడు, పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా: పి. కుమారస్వామిదేవర
ట్రావెలర్సు బంగళారోడ్, తెనాలి. (ఎ. పి.)

వచ్చాను. ఒక పుణ్య దంపతుల దయవల్ల రవిని కని, యిక్కడే టీచరుగా పని చేస్తున్నాను. కాని యింకా భగవంతుడునా పై కక్షమానలేదు. ఇక్కడ మనుషులు 'నీమొగుడెవరు?' 'బాబుకి తండ్రెవరు?' అని అడిగారు. బాబు తండ్రి అమెరికాలో వున్నారని సర్ది చెప్పాను. కాని లోకులు కాకులు. 'నీమొగుడు అమెరికాలో వుంటే నువ్వు పుట్టింటికి వెళ్ళకూడదా' అని అడిగారు. నేను మాట్లాడలేదు. దాంతో నన్ను 'కులట' అన్నారు, 'బజారుదన్నారు.' ఈ అవమానాలన్నీ భరించి బాబుకోసం బ్రతికివున్నాను. ఇంకా భగవంతుడు నాపై దయచూపలేదు. నాబాబుని బడిలో చేర్పించాను. అక్కడ పిల్లంతా 'నీనాన్నేడీ?' అని అడగసాగారు. వాళ్ళనాన్నల గురించి గొప్పగా బాబుతో చెప్పారు. ఇవన్నీ రవి నాతో చెప్పి నాన్నని చూపెట్టమని అడిగి ఏడ్చేవాడు. నాన్న అమెరికాలో వున్నారని చెప్పాను. ఆమాటలు మిగతా పిల్లలు నమ్మక 'నీకునాన్న లేదు', 'మీ అమ్మ మంచిదికాదు'. అని అనడం మొదలు పెట్టారు. ఈ మాటలు భరించలేక ఊరు విడిచి పోదామని అనుకున్నాను. కాని ఆమాటలకి బాబు పసి హృదయం గాయపడింది. జ్వరం విపరీతంగా వచ్చేసింది. ఒంటిమీద స్పృహలేదు. ఏమిటో కలవరిస్తున్నాడు. "నాన్న నాకు లేదు, మా అమ్మ మంచిదికాదు" అని పలవరిస్తున్నాడు. నేను ఆమాటలు వినలేక ఈ వూరు నుంచి పారిపోదామని పరిగెత్తుకుని స్టేషనుకి వచ్చేసాను. అక్కడ నువ్వు అనుకోకుండా కలిసావు. నాలో మెరుపులాంటి ఆలోచన వచ్చింది. నా బాబుమీద ఆశ కలిగింది. ఆ సమయంలో విషయం అంతా నీకు చెప్పి బాబు బ్రతకడానికి నిన్ను బాబు తండ్రిగా నటించమని అడగటానికి అవకాశంలేదు. అందుకే నిన్ను నా వెంట తీసుకువెళ్ళి బాబుకి నువ్వే తండ్రివని అబద్ధం చెప్పాను. నా బాబుకి ప్రాణం పోశావు. నాకు పుత్రబిక్ష పెట్టావు. నన్ను క్షమించు మూర్తీ....నన్ను క్షమించు.

శంకరం బాహ్య సౌందర్యంచూసి అతన్ని ప్రేమించానుకాని అతని హృదయంలో కాలకూట విషం వుందని తెలుసుకోలేక పోయాను. హృదయ సౌందర్యంకంటె బాహ్య సౌందర్యమే గొప్పదని మోసపోయాను. తరువాత తెలుసుకున్నాను, మెరిసేవన్నీ బంగారంకాదని. నిన్ను ఏవేవో అన్నాను. అందుకు ప్రతిఫలం ఈనాడు ఈవిధంగా పొందాను. నన్ను క్షమించు మూర్తీ....నన్ను క్షమించు."

తెల్లవారింది. రవి నిన్నటికంటె కొంచెం ఆరోగ్యంగా వున్నాడు.

శ్యామల బడికి వెళ్ళిపోయింది. నాలో ఆలోచనలు ముసురుకొన్నాయి. నా హృదయం ఆనందంతో పరవళ్లు త్రొక్కసాగింది. ఇన్నాళ్ళకి నేను కావాలనుకొన్న వస్తువు దగ్గరవుతోంది. శ్యామల్ని పొందగలుగు తున్నాను. శ్యామలకోసం ఏదైనా చెయ్యాలి. నేను బాబుకి తండ్రిని కాకపోయినా, నేను శ్యామలకోసం బాబు తండ్రి నవ్వాలి. అలా ఆలోచిస్తూ బయటికి వచ్చాను. అంతా "టీచరమ్మ భర్త" "రవి తండ్రి" అని అంటున్నారు. నా హృదయం ఆనందంతో ఊగిస లాడింది. ఇవాళ శ్యామలని అడిగి అమెను వివాహం చేసుకుంటాను. నా మాటకు శ్యామల ఎదురుచెప్పదు. ఆపడలోవచ్చి ఆడుకున్నాను. ఆమె నిజం తెలుసుకుంది. సాయంత్రం శ్యామల బడినుంచి వచ్చేసింది. రాత్రి భోజనా లయ్యాక బాబునిద్రపోయాడు. నేను, శ్యామల అరుబైట కూర్చు న్నాము.



"నేను నీ భర్తనని ఈ వూరంతా కోడై కూస్తోంది."

"అవును. నేనే చెప్పాను." అంది శ్యామల.

"ఇకనుండి నేను నీ భర్తగానే వుండాలని అనుకుంటున్నాను. నాకు దూరం అవ్వకు." అంటూ భుజంమీద చెయ్యివేసాను.

కాని ఆమె దూరంగా జరిగింది.

"నీవు నాభార్యవు, రవినాకొడుకు" అంటూ దగ్గిరకు వెళ్ళాను. ఆమె ఒక్కసారి నవ్వింది. ఆ నవ్వులో ఎగతాళివుంది.

"స్త్రీని గురించి నీకు తెలియదు మూర్తీ నీకు తెలియదు.

స్త్రీతన జన్మలో ఒకేవ్యక్తిని ప్రేమి స్తుంది. అతన్నే తన హృదయంలో ప్రతిష్టించుకుంటుంది. పూజిస్తుంది. అతడు చెడ్డవాడైనా, ఎన్నిఅవమానాల పాలుచేసినా అతని స్వరూపాన్ని తన హృదయంలోనుంచి బహిష్కరించ లేదు. అలాగే నేనుకూడ.మూర్తీ నీవు నిజంగా భ్రమపడు తున్నావు. నేను నిన్ను ప్రేమిస్తున్నానను కొంటున్నావు. కాని .... లేదు .... నా హృదయంలో శంకరం ప్రతిమ నిలిచిపోయింది. అతడు నాకు ఎంత అన్యాయంచేసినా

అతనే నా దైవం. నన్ను క్షమించు మూర్తీ ...నన్ను క్షమించు.... మూర్తీ నిన్ను నా బాబుకి నాన్నలా నటించమన్నాను, నా బాబుని రక్షించమన్నాను. కాని బాబుకి నిన్ను శాశ్వతంగానాన్నని అవమని కోరలేదు. అంతే....'' అంటూ కూలబడిపోయింది శ్యామల.

మళ్ళా నా హృదయంపై గట్టిగా గాయం తగిలింది. ఇది మరి మానదు, జీవితాంతం జ్ఞాపకం వుండిపోతుంది. నేను శ్యామలకోసం నా జీవితం త్యాగం చేద్దామనుకున్నాను. కాని నామీద శ్యామలకి ప్రేమలేదు. లోకం దృష్టిలో నేను ఆమె భర్తని, బాబు తండ్రిని. కాని ఆమె అందుకు ఒప్పుకోలేదు. శ్యామల్ని పొందాలంటే బలవంతంగా పొందగలను, కానిఅందులో సుఖంలేదు. దానికి ఆమె తిరుగుచెప్పలేదు. కాని అలా బలవంతం చెయ్యలేను. అక్కడనుండి పారిపోతేనేగాని నాకు మనశ్శాంతి లభించదు, గదిలోకి వెళ్ళాను. బాబు నిద్రపోతున్నాడు. నిద్రలో నవ్వుతున్నాడు.

''బాబూ నేను నీ తండ్రిని కాను'' అంటూ నా సూటుకేసు తీసుకుని బయటకు నడిచాను. బయట కారు మేఘాలు క్రమ్ముకొన్నాయి. నేను ఆ చీకట్లో గమ్యం తెలియని చోటుకి వెళిపోదామని నడుస్తున్నాను.

వర్షం పడుతోంది. శ్యామలకి తెలివి వచ్చింది. మూర్తికోసం అటూ యిటూ చూసింది. గదిలోకి వెళ్ళాడేమో అని లోపలికి వచ్చింది. ఎక్కడో పిడుగు పడింది. ఆ శబ్దానికి బాబు 'నాన్నా' అంటూ అరిచాడు. బాబుదగ్గిరికి వెళ్ళి చూసింది శ్యామల. గాలికి గూట్లో దీపం ఆరిపోయింది. 'బాబూ' అంటూ కెవ్వున అరచింది శ్యామల. వర్షం, గాలి కలసి భయంకరమైన శబ్దాలు చేస్తున్నాయి. బయట నక్కలు చలి గాలికి ఏడుస్తున్నాయి. గాలి వేగానికి శ్యామల యింటిప్రక్కనున్న మఱ్ఱి చెట్టు వ్రేళ్ళతోసహా బయటకువచ్చి శ్యామల యింటిమీద పడింది. ఇల్లు కూలిపోయింది. ఇంట్లోనుంచి ''మూర్తీ నన్ను క్షమించు'' అన్న మాటలు గాలిలో కలిసిపోయాయి.

●●●

## రచయితలకు మనవి

"జ్యోతి" కి రచనలు పంపేవారు అవి నిరాకరింపబడిన పక్షంలో వాటిని త్రిప్పి పంపగోరితె రచనతోపాటు తగినన్ని స్టాంపులను జతచేసి పంపించాలని మనవి. రచనతోపాటు కాక తరువాత స్టాంపులు పంపవద్దని, అట్టివారికి రచనలు త్రిప్పిపంపడం కష్టసాధ్యమని గుర్తించాలని మా విజ్ఞప్తి.